ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర 22వ మహాసభలు బాపట్లలో జరిగాయి. ప్రకాశం జిల్లా నుండి రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఎం.విజయ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా ఎస్‌డి. మౌలాలి, జిపిరామారావు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా గద్దల రవి, పోతల ప్రభాకర్, జూపూడి కోటేశ్వరరావు, ఆర్.లక్ష్మీ, దాసరి పెదబాబు ఎన్నికయ్యారు.
- ఒంగోలు బ్యూరో, విశాలాంధ్ర

విశాలాంధ్ర ప్రకాశం జిల్లా

బద్వీడు చెర్లోపల్లిలో మంత్రి సొంత నిధులతో నీటిబోరు

విశాలాంధ్ర-పెద్దారవీడు : మండలంలోని బద్వీడు చెర్లోపల్లి గ్రామంలో నీటి సమస్యతో గ్రామస్తులు ఇబ్బందులు పడుతుండడంతో వైసీపీ నాయకులు తిమ్మారెడ్డి, అల్లూరి రెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, జెడ్డా అబ్రహం, జెడ్డా పెదనాగయ్య, మాకం బెంజిమెన్, జెడ్డా నాగులు తదితరులు రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన మంత్రి తన సొంత నిధులతో గ్రామంలో బోరును వేయించారు. దీంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ మంత్రి సురేష్‌కి ధన్యవాదాలు తెలిపారు.

అమూల్ పాల కేంద్రాలతో అభివృద్ధి చెందండి

విశాలాంధ్ర-ముండ్లమూరు : ప్రభుత్వం జగనన్న పాల వెల్లువ ద్వారా గ్రామాల్లో ఏర్పాటు చేసిన అమూల్ పాల కేంద్రాలకు పాలు పోసి ఆర్థికంగా అభివృద్ధి చెందాలని వైకెపి ఎపిఎం ఎం.హనుమంతరావు అన్నారు. మండలంలోని సింగనపాలెం గ్రామంలో బుధవారం ఆ గ్రామ సర్పంచి కందిమల్ల గీతాంజలి అధ్యక్షతన మహిళలతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం జగనన్న పాల వెల్లువద్వారా రాయితీ రుణాలు అందిస్తారని, ఆ రుణాలతో పాడి గేదెలు కొనుగోలు చేసి పాలను అమూల్ పాల కేంద్రాలకు పోసి మీ కుటుంబాలను ఆర్థికంగా అభివృద్ధి పరచు కోవాలన్నారు. రాష్ట్రంలోని ప్రైవేటు డైరీలకంటే ప్రభుత్వం ఏర్పాటు చేసిన అమూల్ పాల కేంద్రాల పాలు పోసే రైతులకు అధిక ధర ఇస్తున్నారని అన్నారు. పాడి రైతులకు రెండు లక్షల నుండి 20 లక్షల వరకు పిడిసిసి బ్యాంకు ద్వారా రాయితీ రుణాలు అందిస్తూన్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పీడీసీసీ బ్యాంకు అసిస్టెంట్ మేనేజర్ సిద్దయ్య, పశు వైద్యాధికారిని ఎం విజయలక్ష్మి, రూట్ ఇన్చార్జి నాగేశ్వరరావు, వెలుగు సిసి గురవయ్య, రైతులు మహిళలు పాల్గొన్నారు.

ఘనంగా వైసీపీ నేత సుధాకర్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-టంగుటూరు : టంగుటూరు వైస్సార్సీపీ నాయకులు సోమేపల్లి మురళీకృష్ణ బర్త్‌డే సందర్భంగా చర్చిలో పాస్టర్ సుధాకర్ పాటలు వాక్యంతో ప్రారంభించి ప్రత్యేక ప్రార్థనతో ఘనంగా కేక్ కటింగ్ జరిగింది. అనంతరం పలువురి ఆశీర్వచనాలు అందుకోవడం జరిగింది. బీదలకు ఆహార పొట్లాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు సీనియర్ నేత శ్రీహరిబాబు, ఎంపీటీసీ ప్రభుదాస్, అంబేద్కర్, నాయకులు బాబు, హరీష్, కిషోర్ మరియు కార్యకర్తలు వెంకట్ అశోక్ అజయ్ అభిమానులు పాల్గొన్నారు.

చంద్రబాబు అరెస్టుకు ఖండన

విశాలాంధ్ర-టంగుటూరు : టీడీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు అక్రమ అరెస్టును కండిస్తూ, మేము సైతం బాబుకి తోడుగా ఉంటాం అంటూ బుధవారం మండల కేంద్రమైన టంగుటూరు బస్టాండ్ సెంటర్ వద్ద సంతకాలు కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు కలిసి వారి రక్తంతో సంతకాలు చెయ్యటం జరిగింది, గ్రామ అధ్యక్షుడు నాగ శ్రీను, పెరికల దయానందం, సవలం సుధాకర్, తిప్పగుడిసె రమేష్, షేక్ రాము, రిటైర్డ్ ఉద్యోగి వెంకటేశ్వర్లు, బాపయ్య, తెలుగు యువత వంశీకృష్ణ, అనిల్,చిట్టీ బాబు పాల్గొనటమ్ జరిగింది.

క్రీడాకారులకు నగదు ప్రోత్సాహకాలు



విశాలాంధ్ర-పెద్దదోర్నాల : స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులు వివిధ క్రీడల్లో అద్భుతమైన ప్రతిభను చాటి రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణిస్తున్న 12 మంది క్రీడాకారులను ప్రోత్సహిస్తూ చేయూత నిచ్చిన పలువురు దాతలు దోర్నాల, వై. చెర్లోపల్లి, అయినముక్కల, గంటవానిపల్లి కాంప్లెక్స్‌లోని పనిచేయుచున్న ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు అదే విధముగా మండల విద్యాశాఖ అధికారి బి మస్తాన్ నాయక్ స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్.వి నారాయణ రెడ్డికి నగదు 15,000 అందజేశారు. రాష్ట్రస్థాయిలో జరిగిన స్కిప్పింగ్ పోటీల్లో పాఠశాల విద్యార్థులు గోపీనాయక్, మల్లేశ్వర నాయక్, విజయలక్ష్మి, ఖాజాబీ పాల్గొని రాష్ట్రంలో అద్భుతమైన ప్రతిభను కనపరిచి స్వర్ణ, కాంస్య పతకాలను కైవసం చేసుకొని, జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ కార్యక్రమములో వివిధ కాంప్లెక్స్ పరిధిలోని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఎం నాగేశ్వరావు, సుధాకర్, వెంకటయ్య, రామకృష్ణ నాయక్, రామ సుబ్బారెడ్డి, ఎంఈఓ బి.మస్తాన్ నాయక్, హెచ్‌ఎం నారాయణ, స్టాఫ్ సెక్రటరీ నాగమూర్తి, ఫిజికల్ డైరెక్టర్స్ పి. రామా నాయక్, హెచ్.రామా నాయక్, యోగా మాస్టర్స్ ఏ మహేశ్వర్‌రెడ్డి, ఎం ప్రేమ్‌చంద్, పాఠశాల ఉపాధ్యాయులు సిబ్బంది మరియు ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.

విద్యుత్ భారాలు తగ్గించాలి

- స్మార్ట్ మీటర్ల నిర్ణయం వెనక్కి తీసుకోవాలి
- లేనిపక్షంలో జగన్ ప్రభుత్వానికి బుద్ధి చెప్తాం
- వామపక్ష ధర్నాలో వామపక్ష నేతలు హెచ్చరిక

ధర్నాలో వామపక్ష పార్టీల నాయకులు

సీపీఎం జిల్లా కార్యదర్శి సయ్యద్ హనీఫ్

సీపీఐఎంఎల్ నాయకురాలు ఎస్.లలితకుమారి

సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు కె.హనుమంతరావు

మాట్లాడుతున్న ఎంఎల్ నారాయణ

విశాలాంధ్ర-ఒంగోలు : ప్రజలపై అధిక విద్యుత్ భారాలను వెంటనే ఉపసంహరించుకోవాలని వామపక్ష నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వామపక్ష పార్టీలు రాష్ట్ర పిలుపుమేరకు అధిక విద్యుత్ భారాలకు నిరసనగా స్థానిక కలెక్టర్ కార్యాలయం వద్ద బుధవారం ఈ ధర్నా కార్యక్రమానికి సిపిఐ, సిపిఎం ఒంగోలు నగర కార్యదర్శులు పివిఆర్ చౌదరి, జి.రమేష్‌లు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఎం ఎల్ నారాయణ మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా జగన్ ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే తెలుగుదేశం ప్రభుత్వం విధించిన అధిక విద్యుత్తు ధరలను సమీక్షించి ప్రజలపై విద్యుత్ భారాలు తగ్గిస్తానని హామీ ఇచ్చాను అయితే గత నాలుగున్నర సంవత్సరాల కాలంలో ముఖ్యమంత్రి ప్రజలపై అధికంగా విద్యుత్ భారాలు వేశారన్నారు. ట్రూ అప్ చార్జీల పేరుతో, సర్దుబాటు చార్జీల పేరుతో ప్రజలపై అధికంగా విద్యుత్ భారాలు వేశారన్నారు. జగన్ పేద ప్రజలను ఆదుకుంటారని ఓట్లు వేశారన్నారు. ముఖ్యమంత్రి అయిన తర్వాత జగన్ అందుకు విరుద్ధంగా పరిపాలన సాగిస్తున్నారని అన్నారు. అలాగే వైయస్ రాజశేఖర్ రెడ్డి పేదలకు ఉచిత విద్యుత్తుకు శ్రీకారం చుడితే జగన్ అందుకు విరుద్ధంగా ఆ పథకాన్ని నిర్వీర్యం చేసే దిశగా పాలన సాగిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం స్మార్ట్ మీటర్లు బిగించి వ్యవసాయాన్ని నిర్వహించే 2022 విద్యుత్ సంస్కరణలలో భాగంగా కేంద్రంలోని బిజెపి ఆదేశాల మేరకు అధిక అప్పుల కోసం జగన్ విద్యుత్ భాగాలను ప్రజలపై మోపుతున్నారన్నారు. బిజెపి పాలిత రాష్ట్రాలు విద్యుత్ సంస్కరణలను వ్యతిరేకిస్తుంటే, జగన్ మాత్రం వాటిని అమలు చేసేందుకు వడివడిగా అడుగులు వేస్తున్నారు. ప్రజలపై మోపుతున్న ఈ భాగాలను వెనక్కి తీసుకోకపోతే రానున్న ఎన్నికలలో తగిన బుద్ధి చెప్తారని హెచ్చరించారు. సిపిఎం జిల్లా కార్యదర్శి సయ్యద్ హనీఫ్ మాట్లాడుతూ అదాని అంబానీ లాంటి కార్పొరేట్ శక్తుల లబ్ది కోసమే జగన్ ప్రభుత్వం విద్యుత్ భారాలు పేదలపై వేస్తుందని ధ్వజమెత్తారు.జగన్ ప్రభుత్వం రాష్ట్రానికి మరిన్ని అప్పులు తెచ్చేందుకు వీలుగా కేంద్రంతో ఒప్పందం కుదుర్చుకుని 2022 విద్యుత్ సంస్కరణలను వేగవంతం చేసేందుకు ప్రయత్నిస్తుందన్నారు. 100 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్తు పథకం అటకెక్కించారన్నారు. సిపిఐ ఎంఎల్ జిల్లా నాయకులు ఎస్ లలిత కుమారి మాట్లాడుతూ దేశంలోని సంపదను అంబానీ లాంటి కార్పొరేట్ శక్తులకు కట్టపెట్టేందుకు మోడీ ప్రభుత్వం విద్యుత్ సంస్కరణలను అమలు చేసి సామాన్య ప్రజలపై మరింత భాగాలు వేసేందుకు కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ప్రయత్నిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు కే హనుమంతరావు మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే స్పందించి ప్రజాగ్రహం గురికాక ముందే విద్యుత్ సంస్కరణలను వెనక్కి తీసుకొని ప్రజలపై భారాలు తగ్గించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో విద్యుత్ బిల్లులు తగ్గించే అంతవరకు ఉద్యమం సాగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు ఎస్ డి.సర్దార్, కొత్తకోట వెంకటేశ్వర్లు, డి శ్రీనివాస్, కే వీరారెడ్డి, అందే నాసరయ్య, రమేష్ ఆంజనేయులు, బాలకోటయ్య గులాబ్ హుస్సేన్, శేషయ్య, సిపిఎం నాయకులు జాల అంజయ్య, జిబి కొండారెడ్డి, కంకణాల ఆంజనేయులు, బి రఘురాం తదితరులు కార్యక్రమానికి ముందుగా స్థానిక మల్లయ్య లింగం నుండి కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు.

29న ఆర్టీసీ లైసెన్స్ పోర్టర్స్ ధర్నాను జయప్రదం చేయండి

-ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు పీవీఆర్ చౌదరి పిలుపు

విశాలాంధ్ర-ఒంగోలు : ఏపీఎస్ ఆర్టీసీ లైసెన్స్ పోర్టర్స్ యూనియన్ ఏఐటియుసి అనుబంధ ఆధ్వర్యంలో ఆర్టీసీ లైసెన్స్ పోర్ట ర్స్ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఈనెల 29వ తేదీన ఒంగోలు ఆర్టిసి డిపో వద్ద ధర్నా జరుగుతుందని ఏఐటియుసి జిల్లా ఉపాధ్యక్షులు పివిఆర్ చౌదరి తెలిపారు. బుధవారం ఒంగోలు ఆర్‌సి డిపో పార్సెల్ ఆఫీసు వద్ద పత్రిక విలేకరులు సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పివిఆర్ చౌదరి మాట్లాడుతూ ఆర్టీసీ లైసెన్స్ పో ర్టర్ల కుఎలాంటి చట్టాలు, హక్కులు లేకపోవడం వలన రోజువారి కూలి తోటే తమ కాపురాలను పోషించుకోవాల్సి వస్తుందని పిల్లలను చదివించుకోవడానికి తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని పివిఆర్ చౌదరి ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్టీసీ లైసెన్స్ పోర్టరస్‌కు కనీస వేతనాలు వర్తింపజేయాలని అదేవిధంగా ప్రభుత్వం ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వంలో ఎలా విలీనం చేసుకుందో ఆ విధంగానే ఆర్టీసీ లైసెన్స్ పోర్ట ర్ల ను కూడా ప్రభుత్వంలో కలుపు కోవాలని కోరారు. అంతేకాకుండా వారికి కూడా ఉద్యోగులకు పిఆర్సి ఎలా అమలుపరుస్తున్నారో ఆ విధంగానే కూలి రేట్లు, కనీస జీతభత్యాలు అందే విధంగా చేయాలన్నారు. కావున లైసెన్స్ పో ర్ట ర్ సమస్యల పరిష్కారాఎం కొరకు జరిగే ధర్నాలో కార్మికులు అదిక సంఖ్యలో పాల్గొని తమ సమస్యలను పరిష్కరించుకోవాలని కోరారు. ఈ సమావేశంలో లైసెన్స్ పోర్టస్ జిల్లా అధ్యక్షులు జెట్టి తిరుపతయ్య, నాలి వెంకటేశ్వర్లు ,ఆళ్ళ వెంకటేశ్వర్లు, వేల్పుల సుబ్బయ్య, ఎరుకుల రెడ్డి పాల్గొన్నారు.

'నా మట్టి -నా దేశం'

విశాలాంధ్ర-పెద్దారవీడు : మండలంలోని సుంకేసుల గ్రామంలో నా మట్టి నా దేశం కార్యక్రమంలో భాగంగా సర్పంచి గుద్దెపోగు రమేష్ తోపాటు పంచాయతీ కార్యదర్శి ఆర్. పెద్దిరాజు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు తప్పెట్ల ఊరేగింపుగా వీధులలో తిరిగి కలశాలతో బుధవారం మట్టి, బియ్యం సేకరించారు. సర్పంచి మాట్లాడుతూ జన్మనిచ్చిన నేల తల్లిని స్వచ్ఛంగా జీవించేందుకు అవకాశం కల్పించిన దేశాన్ని గౌరవించుకునేలా చేపట్టిన నా మట్టి నాదేశం కార్యక్రమం ఎంతో మహోన్నతమైందన్నారు. గ్రామం నుండి సేకరించినటువంటి మట్టి కలశాలను మండలానికి పంపించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో విఆర్‌ఓ కే. బేబీ,సచివాలయం సిబ్బంది వి. పురుషోత్తం,కె.శ్రీను నాయక్, షేక్.అమీర్ భాష,మౌనిక, వలంటీర్లు పాల్గొన్నారు.

ప్రజల వద్దకే వైద్యం

- ఎంపీటీసీ ఆకుపాటి

విశాలాంధ్ర-పామూరు : జగనన్న ఆరోగ్య సురక్ష పథకం ద్వారా ప్రజల వద్దకు వైద్యం వచ్చిందని పట్టణ రెండోవ ఎంపీటీసీ ఆకుపాటి వెంకటేష్ అన్నారు. అంకాలమ్మ వీధి ఎస్టి కాలనీ నందు బుధవారం ఇంటింటికి తిరిగి జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా వైద్య సేవలు గురించి వివరించి వివరించారు. ఎంపీటీసీ ఆకుపాటి వెంకటేష్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ బాధ్యతగా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. అదేవిధంగా పట్టణంలోని రెండో సచివాలయానికి సంబంధించి అక్టోబర్ 5వ తేదీన ఆరోగ్య శిబిరం ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో జరుగురని , అవసరమైన రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితముగా మందులు అందజేస్తారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిహెచ్‌ఓ సురేష్, ఏఎన్‌ఎం ఒంగోలు ప్రేమమ్మ, ఆశా వర్కర్ కె. సావిత్రి తదితరులు పాల్గొన్నారు.

రెండవ రోజు సంతకాల సేకరణ

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : యర్రగొండపాలెం నియోజకవర్గ ఇన్చార్జి గూడురి ఎరిక్షన్ బాబు ఆదేశాల మేరకు దోర్నాల మండలం దోర్నాలలో ఎన్టీఆర్ విగ్రహం వద్ద నేను సైతం బాబు కోసం బుధవారం సంతకాలు సేకరించటం జరిగింది. ప్రజలు, స్కూల్ పిల్లలు మహిళలు నేను సైతం బాబు కోసం అంటూ సంతకాలు చేయటం జరిగింది. సంతకాల సేకరణలో పాల్గొన్న రాష్ట్ర టిఎన్‌టియుసి ప్రధాన కార్యదర్శి బట్టు సుధాకర్‌రెడ్డి, ఒంగోలు పార్లమెంటు టిఎన్‌టియుసి ప్రధాన కార్యదర్శి ఈదర మల్లయ్య, యర్రగొండపాలెం నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు దొడ్డ శేషాద్రి, మండల వాణిజ్య విభాగం అధ్యక్షుడు దేసు నాగేంద్ర బాబు, టౌన్ ప్రెసిడెంట్ నాగెళ్ల సత్యనారాయణ, నాయకులు, బోళ్ల రమణారెడ్డి, జంగిలి పిచ్చయ్య, చల్లా వెంకటేశ్వర్లు, గూండరెడ్డి విష్ణువర్దన్‌రెడ్డి, షేక్ వలి, కళ్ళి రవి, షేక్ మౌలాలి, దూదేకుల తుమ్మలయ్య, యలకపాటి చెంచయ్య యలకపాటి బాబు, సురేష్ ఊసిపెట్ల వెంకటేశ్వర్లు దర్శనం దానియేలు, తదితరులు పాల్గొన్నారు.

30న ధర్నాను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-కనిగిరి : విద్యా రంగ సమస్యలపై ఈ నెల 30వ తేదీన ఏపీటీఎఫ్ ఆధ్వర్యంలో ఒంగోలు కలెక్టరేట్ వద్ద జరిగే ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఏపీటీఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ పి రాజ్ కుమార్ బుధవారం అన్నారు. ఈ సందర్భంగా కనిగిరి మండల ఏపీటీఎఫ్ అధ్యక్ష ,కార్యదర్శులు హజరత్ రెడ్డి దండు శ్రీనివాసులు మాట్లాడుతూ ఏపీటీఎఫ్ కార్యకర్తలు ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.

జిల్లా స్థాయి పోటీలకు అర్హత

విశాలాంధ్ర-కురిచేడు : మండలంలోని నాయుడు పాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న పల్లె సాగర్ అనే విద్యార్థి దర్శి నియోజకవర్గం స్థాయిలో జరిగిన అండర్ 17 బాలుర కబడ్డి ఎంపిక పోటీల్లో ఎంపికై జిల్లాస్థాయి అండర్ 17 బాలుర కబడ్డీ ఎంపిక పోటీలకు అర్హత సాధించగా ఈ విద్యార్థిని పాఠశాల ప్రధానో పాధ్యాయుడు ఎం జయ కుమార్ పాఠశాల పిఈటి మరియా బాబు పాఠశాల సిబ్బంది అభినందించారు.

వినాయక నిమజ్జనంలో అపశృతి

- ఇద్దరు మృతి

విశాలాంధ్ర-కురిచేడు : మండలంలోని పొట్లపాడు గ్రామంలో వినాయక చవితి సందర్భంగా తొమ్మిది రోజులు పూజలు నిర్వహించి మంగళవారం రాత్రి నిమజ్జనం సందర్భంగా గణనాధుని ట్రాక్టర్ పై కొలువు తీర్చి పుర ధులలో మేళ తాళాలతో ఊరేగింపుగా జరిపి గ్రామానికి సమీపంలో ఉన్న మరసబాగులో నిమజ్జన కార్యక్రమం బుధవారం తెల్లవారుజామున నాలుగు గంటల సమయంలో తరలిస్తున్న ట్రాక్టర్కు డెకరేషన్ సమయంలో ఐరన్ పైపులు ఏర్పాటు చేసినందున కురిచేడు నుండి దొనకొండకు వెళ్లే పొలాలలో ఉన్నటువంటి విద్యుత్తు లైను ఐరన్ పైపులు తగలడం వలన ఒకసారిగా ట్రాక్టర్కు విద్యుత్ సరఫరా కాగా ట్రాక్టర్ మీద ఉన్నవారు ఒకసారి కిందకు దూకే క్రమంలో సమ్మిడిచెట్టి శ్రీను (32) తడక వల్ల నాగేంద్రం (11) సంవత్సరాలు అను ఇద్దరికి తీవ్ర గాయాలు కాగా వెంటనే వారిని వినుకొండ గవర్నమెంట్ హాస్పిటల్‌కు తరలించగా డ్యూటీలో ఉన్న డాక్టర్ ఇరువురిని పరీక్షించి చనిపోయినట్లు ధ్రువీకరించారు. సమిడి శెట్టి శ్రీను గ్రామస్తులందరితో స్నేహ సంబంధాలతో ఉంటూ అందరితో కలుపుగోలుతనంగా ఉండేవాడని చిన్న వయసులోనే మృత్యువు ఈ రూపన కబళించి గ్రామంలో విషాద ఛాయల అమలు కున్నాయి. తడకమళ్ళ నాగేంద్రం ఎనిమిదవ తరగతి చదువుతున్నాడని వారి తండ్రి కూడా గతంలోనే మృతి చెందాడని ఇద్దరు పిల్లలతో తల్లి కూలి పనులు చేసుకుని చదివిస్తుందని ఇంతలోనే ఇలాంటి ఘోరం జరిగిందని కన్నీరు మున్నీరుగా విలపిస్తుంది.

విఘ్నేశ్వరుని ఆశీస్సులతో అందరూ బాగుండాలి

దర్శి ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్

విశాలాంధ్ర-ముండ్లమూరు : విఘ్నేశ్వరుని ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని దర్శి ఎమ్మెల్యే డాక్టర్ మద్దిశెట్టి వేణుగోపాల్ ఆకాంక్షించారు. వినాయక చవితి పండుగ సందర్భంగా మండలంలోని పసుపు గళ్ళు గ్రామంలో వైసీపీ మండల కన్వీనర్ బిజ్జం వెంకట సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విఘ్న శ్వరుని నీ బుధవారం పది రోజులు పాటు పూజలందుకొని తరలించేందుకు ఏర్పాటు చేశారు. ఈ నిమజ్జన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా దర్శి ఎమ్మెల్యే డాక్టర్ మద్దిశెట్టి వేణుగోపాల్ హాజరైనారు. ఎమ్మెల్యేకు స్థానిక వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, భక్తులు ఘన స్వాగతం పలికారు. విఘ్నేశ్వరుడిని దర్శించుకుని ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు చేశారు. ఎమ్మెల్యే ప్రజలకు అభివాదం తెలిపారు. ఎమ్మెల్యే రాకతో వైసీపీ శ్రేణుల్లో ఆనందోత్సవాలు వెల్లి విరిసాయి. యువకులు కేరింతల కొడుతూ బాణాసంచా కాల్చుతూ డప్పు వాయిద్యాల మధ్య మేళా తాళాల మధ్య డీజే స్పీకర్ల సౌండ్ మధ్య డాన్సులు వేస్తూ సందడి చేశారు. ఈ కార్యక్రమంలో చింతా వెంకట శ్రీనివాసరెడ్డి, మహిళలు పాల్గొన్నారు.

ఆరోగ్యశ్రీ రోగులను పరామర్శించిన 'యాదాల'

విశాలాంధ్ర-ఒంగోలు : ఆరోగ్యశ్రీ ద్వారా ఉచితంగా వైద్యం పొందిన పేషెంట్లను బుధవారం నాగులుప్పలపాడు మండలంలోని పోతవరంలో ఏపీ ఆరోగ్యశ్రీ ప్రత్యేక అధికారి డాక్టర్ యాదల అశోక్ బాబు వారి ఇంటికి వెళ్లి పరామర్శించి వారి ఆరోగ్యంపై ఆరా తీశారు. ఫ్యామిలీ డాక్టర్ ఏఎన్‌ఎం ఆశ వర్కర్లు పేషెంట్లు ఆరోగ్య పరిస్థితులు తెలుసుకొని వారికి నాణ్యమైన వైద్యం అందించాలని వారికి సూచించారు. ప్రతి గడపలో ఆరోగ్యశ్రీ ద్వారా ఉచితంగా వైద్యం అందించడమే సీఎం జగన్మోహన్ రెడ్డి లక్ష్యమని ప్రతి ఒక్కరికి నాన్యమైన వైద్యం అందించేలా పనిచేయాలని, జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా అక్టోబర్ 1 నుంచి ప్రతి ఒక్కరికి మెడికల్ క్యాంపులు ద్వారా ఉచితంగా వైద్యం అందించేలా చర్యలు చేపట్టాలని వైద్య సిబ్బందికి డాక్టర్ అశోక్ బాబు వైద్య సిబ్బందికి తెలియజేశారు. ఆరోగ్య శ్రీ ద్వారా డయాలసిస్ చేయించుకుంటున్న పేషెంట్ అద్దంకి మోహన్ రావు మాట్లాడుతూ నెలలో 12 సార్లు ఉచితంగా డయాలసిస్ చేయించుకుంటున్నానని ఇది ముమ్మాటికి సీఎం జగన్మోహన్ రెడ్డి పుణ్యమెనని 108 వాహనం మా ఇంటి ముందుకి వచ్చి కార్పొరేట్ వైద్యం అందించేలా సీఎం జగన్మోహన్ రెడ్డి వైద్య సిబ్బందిని ఏర్పాటు చేశారన్నారు తన పేదలు ఎంతోమందిని అక్కున చేర్చుకుని లక్షల్లో ఖర్చుయ్యే వైద్యాన్ని ఉచితంగా అందిస్తున్నారని, ఆయనకు ఎంతో రుణపడి ఉంటామని రాబోయే ఎన్నికల్లో మరోసారి గెలిపించి మా పేదవారికి అండగా ఉండేలా తామంతా కృషి చేస్తామని అన్న మాటలు చూసి డాక్టర్ యాదాల అశోక్ బాబు గారు ఎంతో ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎన్‌ఎం, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

చంద్రబాబును వెంటనే విడుదల చేయాలి

టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి శాసనాల

విశాలాంధ్ర-చీమకుర్తి : ఎలాంటి ఆధారాలు లేకుండా కేవలం రాజకీయ కుట్రతో రాష్ట్ర ప్రభుత్వం దేశం గర్వించ దగ్గ నేత చంద్రబాబు నాయుడుని అక్రమంగా అరెస్టు చేసిందని, కావున ఇప్పటికైనా వెంటనే ఆయన్ను విడుదల చేయాలని లేనిచో, భవిష్యత్తులో టిడిపి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరుగుతుందని జిల్లా టిడిపి అధికార ప్రతినిధి శాసనాల వీరబ్రహ్మం హెచ్చరించారు. మేము సైతం బాబు వెంటే అనే కార్యక్రమంలో భాగంగా టిడిపి ఆధ్వర్యంలో జరుగుతున్న రిలే దీక్షలు బుధవారానికి 15 రోజుకు చేరాయి. సంతనూతలపాడు నియోజక వర్గ టిడిపి ఇంచార్జీ బిఎన్ విజయ కుమార్ అధ్వర్యంలో మండల కేంద్రమైన చీమకుర్తిలో జరుగుతున్న టిడిపి దీక్ష శిబిరాన్ని శాసనాల సందర్శించారు. ఆయన మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో ఓటమి భయం పట్టుకున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఏదో ఒక విధంగా అక్రమంగా అరెస్టులు చేసి తద్వారా రాజకీయంగా పబ్బం గడుపు కునేందుకు చంద్రబాబును అకారణంగా అరెస్టు చేశారని విమర్శించారు. 9 సంవత్సరాల పాటు ఉమ్మడి రాష్ట్రానికి, రాష్ట్ర విభజన అనంతరం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి 5 సంవత్సరాల పాటు విశిష్టమైన సేవలు అందించిన చంద్ర బాబును అరెస్ట్ చేయడం పట్ల రాష్ట్ర ప్రజలే కాకుండా యావత్తు దేశమంతా విస్తూ పోయిందని ఆందోళన వ్యక్తం చేశారు.

CHANGE OF NAME

I, **Somisetty Lakshmi** (DOB - 06-04-1976) W/o. **Somisetty Radha Krishna,** Door no. 6-120(B), Srinagar Colony 1st line, sri sai nilayam, kurnool Road, Ongole, Prakasam District, Andhra Pradesh, have Changed my name to ***Somisetty Dhanalakshmi*** for all future purposes from now onwards

'ఈ-క్రాఫ్' నమోదు చేయించుకోవాలి

విశాలాంధ్ర-వెలిగండ్ల : ఖరీఫ్ సీజన్‌లో సజ్జ కంది పంటలు వేసిన రైతులు ఈ క్రాఫ్ తో పాటు, ఈ కేవైసీ కూడా చేయించుకోవాలని వ్యవసాయ అధికారి రంగా కృష్ణ అన్నారు. బుధవారం మండలంలోని వెలిగండ్ల నందు కంది, సజ్జ పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని రైతులు వారు పండించే పంటలకు ఖరీఫ్ సీజన్ నందు ఈ క్రాతో పాటు ఈ కేవైసీ కూడా చేయించాలని ఈ నెల 30తో ఈ క్రాఫ్ ముగియనున్నందున వివిఎలను సంప్రదించి నమోదు చేసుకోవాలని ఈ క్రమంలో ఆర్‌బికేల యందు యూరియా, డిఏపి అందుబాటులో ఉన్నాయని కావలసిన రైతులు ఆర్‌బికేల నుండి పొందవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో అక్రమ్, రైతులు పాల్గొన్నారు.

పాకుడు పట్టిన ట్యాంక్

- పట్టించుకోని పంచాయతీ అధికారులు

విశాలాంధ్ర-కొమరోలు : పైన ఫోటోలో చూస్తున్న మంచినీటి ట్యాంక్ చూడటానికే అసలు బాగోలేదు. కానీ ఆ గ్రామ ప్రజలు మాత్రం ఆ ట్యాంక్‌లోని నీటిని తాగుతున్నారు. రెడ్డిచర్ల ఎస్సీ పాలెంలోని ప్రజలకు ఈ టాంక్ నే ఆధారం. ఇంట్లోని అవసరాలకు, తాగటానికి నీరు ఈ టాంక్ నుండి పట్టు కెళ్తారు. కానీ ఈ మంచి నీటి టాంక్ చుట్టూ పాచి పేరుకొని పోయి ఉంది. రెడ్డిచర్ల గ్రామ సచివాలయ అధికారులు, ఇటు వైపు చూడండయ్య.

గుళికల మందు తిని అనారోగ్యం బారిన పడ్డ గొర్రెలు

సకాలంలో స్పందించిన వెటర్నరీ అసిస్టెంట్

విశాలాంధ్ర-కొమరోలు : కొమరోలు మండలం రాజుపాలెం గ్రామంలో పొలంలో చల్లిన గుళికల మందు తిని 110 గొర్రెలు అనారోగ్యం బారిన పడ్డాయి. అందులో మూడు గొర్రెలు మృతి చెందాయి. ఈ సంఘటన మంగళవారం రాత్రి చోటు చేసుకుంది. గొర్రెలు గుళికల మందు తిని మృతి చెందిన విషయాన్ని స్థానిక వెటర్నరీ అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. తక్షణమే స్పందించిన వెటర్నరీ అసిస్టెంట్ పాలుగుళ్ల మోహన్‌రెడ్డి రాత్రి హుటాహుటిన అక్కడికి చేరుకొని మిగతా గొర్రెలకు వైద్యం చేశారు. గొర్రెలకు మందు వేయడంతో పాటు ఇంజక్షన్లు చేసి ప్రాణాలు కాపాడారు. సకాలంలో వెటర్నరీ అసిస్టెంట్ మోహన్ రెడ్డి స్పందించడం వల్ల తనకు భారీగా ఆర్థిక నష్టం తప్పిందని గొర్రెల సంబంధిత రైతు తెలిపారు. సకాలంలో స్పందించిన మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రస్తుతం 107 గొర్రెలు కొలుకుంటున్నాయన్నారు. బుధవారం ఉదయం మరో మారు వెటర్నరీ అసిస్టెంట్ మోహన్ రెడ్డి గొర్రెల ఆరోగ్య పరిస్థితిని పరీక్షించారు.

పౌష్టికాహారంతో ఆరోగ్యం పదిలం

విశాలాంధ్ర-ముండ్లమూరు : పౌష్టిక ఆహారంతో ఆరోగ్యం పదిలంగా ఉంటుందని సిడిపిఓ సిహెచ్ భారతి అన్నారు. ముండ్లమూరులోని సచివాలయం వద్ద బుధవారం పోషణ మాసత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం సిడిపిఓ అధ్యక్షతన జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఇన్చార్జి ఎంపీడీవో ఎస్‌విఎల్ హనుమంతరావు హాజరైనారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పౌష్టిక ఆహారం ఎక్కువగా తీసుకుంటే ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. వైద్యాధికారిణి వి జ్యోతి మాట్లాడుతూ బాల్యవివాహాలతో అనేక అనర్థాలు ఉన్నాయని, బాల్య వివాహాలను నిరోధించ దానికి ప్రతి ఒక్కరు అవగాహన పెంచుకోవాలని అన్నారు. అనంతరం అంగన్వాడి కార్యకర్తలు రకరకాల బలవర్ధకమైన ఆహార పదార్థాలతో ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ఆదిలక్ష్మి, కోఆర్డినేటర్ వెంకట్, అంగనవాడి సూపర్వైజర్లు హేమలత, యశోద, జ్యోతి, సుభాషిని, తదితరులు పాల్గొన్నారు.

రైల్వే కోడూరు ఎమ్మెల్యేను కలిసిన జడ్పీటీసీ దద్దాల

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : ఏపీ అసెంబ్లీ ప్రాంగణంలో రైల్వే కోడూరు ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులను బుధవారం కనిగిరి నియోజకవర్గ పరిధిలోని ఉన్న హనుమంతునిపాడు మండల జడ్పీటీసీ మరియు దద్దాల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ దద్దాల నారాయణ మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.

ప్రజల ఇబ్బందులను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తా

కలెక్టర్ దినేష్ కుమార్

విశాలాంధ్ర-శింగరాయకొండ : శింగరాయకొండలోని దేవాదాయ భూముల విషయంలో స్థానికులకు ఎదురవుతున్న ఇబ్బందులను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారమయ్యేలా చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ ఏ.ఎస్. దినేష్ కుమార్ చెప్పారు. బుధవారం శింగరాయకొండలోని గంజివారి కళ్యాణ మండపంలో జరిగిన మండల స్థాయి స్పందన (జగనన్నకు చెబుదాం) కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. కొండేపి నియోజకవర్గ వై.ఎస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వరికూటి అశోక్‌బాబు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు వరకుమార్ ఉమాదేవి, నారదముని, సి.పి.ఓ. వెంకటేశ్వర్లుతో కలిపి ఆయన ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా అధికారులను, అర్జీదారులను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో 263 అర్జీలు వచ్చినట్లు చెప్పారు. శింగరాయకొండలోని సుమారు 1300 ఎకరాల దేవాదాయ భూములలో ఇళ్లు నిర్మించుకున్న వారికి, ఎన్నో ఏళ్ల నుంచి పొలాలు సాగు చేస్తున్న వారికి వాటిపై హక్కులు కల్పించాలని ప్రజలు ప్రధానంగా తన దృష్టికి తీసుకువచ్చినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ విషయాన్ని పరిశీలించడానికి జాయింట్ కలెక్టర్ అధ్యక్షతన దేవాదాయ, సర్వే, పంచాయతీరాజ్ అధికారులతో ప్రత్యేక కమిటీని నియమిస్తానని చెప్పారు. ఈ కమిటీ నివేదికను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కారమయ్యేలా చర్యలు తీసుకుంటామని ప్రకటించారు. తమకు ఏ.పి.ఐ.ఐ.సి. లేఅవుట్లో ప్రత్యేకంగా స్థలం కేటాయించాలని వడ్రంగి కార్మికులు చేసిన విజ్ఞప్తిపైనా కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. ఈ దిశగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. శింగరాయకొండలో తాగునీరు, పారిశుధ్య సమస్యను పరిష్కరించడానికి అవసరమైతే జడ్.పి. నుంచి విధులు ఇచ్చేలా చూస్తామన్నారు. స్పందన అర్జీల పరిష్కారానికి అధిక ప్రాధాన్యమిచ్చి సహేతుకంగా, సకాలంలో పరిష్కరించాలని అధికారులను ఆయన ఆదేశించారు. అర్జీదారులు సంతృప్తి చెందేలా పిటిషన్లను పరిష్కరించాలని, స్థానికంగా పరిష్కరించలేని పక్షంలో అందుకు కారణాలను కూడా వారికి వివరించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. మండల స్థాయి అధికారులు ఈ అర్జీలను పరిష్కరిస్తున్న తీరును జిల్లా స్థాయి అధికారులు పర్యవేక్షిస్తూ ఉండాలని ఆయన దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, ఎం.పి.డి.ఓ. జమీజిల్లా, తహసీల్దార్ సి.హెచ్. ఉష, అన్ని శాఖల మండల అధికారులు, శింగరాయకొండ సర్పంచ్ తాడిపర్తి వనజ తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివి

విశాలాంధ్ర-సింగరాయకొండ : పారిశుధ్య కార్మికుల సేవలు వెలకట్టలేమని వారు లేనిదే ప్రజారోగ్యం లేదని, కొవిడ్ సమయంలో ప్రాణాలను కూడా లెక్కచేయక విధులు నిర్వర్తించిన తీరు మరువలేనిదని జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ అన్నారు. సింగరాయకొండ మండలంలో గంజి వారి కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన మండల స్పందన కార్యక్రమంలో పారిశుధ్య కార్మికులకు సన్మానం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్వచ్ఛతాహి సేవా 2023 కార్యక్రమంలో భాగంగా సెప్టెంబరు 15 నుంచి అక్టోబరు 2వ తేదీ వరకు దేశ, రాష్ట్ర వ్యాప్తంగా పలు కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. పారిశుధ్య కార్మికుల సేవలు లేకపోతే ప్రజల ఆరోగ్యం కుంటుపడుతుందన్నారు. పారిశుధ్య కార్మికుల స్వచ్ఛత కార్యక్రమాలతో అందరి ఆరోగ్యానికి ఎంతగానో మేలు జరుగుతుందన్నారు. కొవిడ్ సమయంలో ప్రాణాలను సైతం లెక్కచేయకుండా విధులను నిర్వర్తించి పారిశుధ్య కార్మికులు అందించిన సేవలు చిరస్మరణీయమన్నారు. జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాలలోను కాఫీ విత్ క్లాప్ మిత్ర కార్యక్రమం నిర్వహిస్తు, పారిశుధ్య కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుని పరిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కొండేపి నియోజకవర్గ ఇంచార్జి వరికూటి అశోక్ బాబు సింగరాయకొండ మండల వైస్ ఎంపీపీ పార్టీ అధ్యక్షులు, సామంతుల రవికుమార్ రెడ్డి సలీం భాష ఉన్నారు.

జగన్, కేటీఆర్‌ల మధ్య లోపాయికారి ఒప్పందాన్ని బయటపెట్టాలి

టీడీపీ సీనియర్ మహిళా నాయకురాలు, మాజీ మంత్రి నన్నపనేని రాజకుమారి

విశాలాంధ్ర -ఒంగోలు : రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్‌కు, బి ఆర్ ఎస్ మంత్రి కేటీఆర్‌కు మధ్య లోపాయికారి ఒప్పందం ఏమిటో బహిరంగపరచాలని తెలుగుదేశం పార్టీ సీనియర్ మహిళా నాయకురాలు, మాజీ మంత్రి, మాజీ మహిళా కమిషన్ చైర్మన్ నన్నపనేని రాజకుమారి డిమాండ్ చేశారు. చంద్రబాబు అరెస్టు కు నిరసనగా ఒంగోలులో ఎస్సీ ఎస్టీ మహిళలు నిర్వహిస్తున్న నిరాహార దీక్షకు ఆమె బుధవారం మద్దతు తెలిపారు. అనంతరం టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ హైదరాబాదు నగరాన్ని ప్రపంచ నగరంగా మార్చటంలో చంద్రబాబు హస్తం ఉందని, ఐటీ రంగాన్ని హైదరాబాదులోకి తీసుకు వచ్చి అభివృద్ధి చంద్రబాబు నాయుడు ఘనతైందని గతంలో పలుమార్లు మాట్లాడిన కేటీఆర్ నేడు చంద్రబాబు నిరసనగా హైదరాబాదులో శాంతియుతంగా నిర్వహిస్తున్న ర్యాలీలపై ఘాటు వ్యాఖ్యలు చేయటం సరికాదన్నారు. తెలుగుదేశం పార్టీ జాతీయ పార్టీ అని ఆ పార్టీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు అరెస్టు చేయడం పై తెలంగాణలో శాంతియుతంగా ర్యాలీలు జరిపే హక్కు ఆ పార్టీకి ఉందని తెలిపారు. జాతీయ పార్టీగా ఉన్న బి ఆర్ ఎస్ మహారాష్ట్రలో, ఒరిస్సాలో,కర్ణాటకలో ధర్నాలు చేసినప్పుడు అక్కడి ప్రభుత్వాలు ఎటువంటి ఆంక్షలు పెట్టలేదని గుర్తు చేశారు. తెలంగాణలో షర్మిల కేసీఆర్ కుటుంబాన్ని తిడుతూ ర్యాలీలు చేస్తున్న ఇటువంటి అడ్డంకులు పెట్టని తెలంగాణ ప్రభుత్వం ఇప్పుడు టిడిపి ర్యాలీలకు అడ్డు చెప్పడం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు. దేశంలోనే కాకుండా, ప్రపంచవ్యాప్తంగా తెలుగువారు ఉన్న అన్ని ప్రాంతాలలో చంద్రబాబుకు మద్దతుగా శాంతియుత ర్యాలీలు జరుగుతున్నాయని, అక్కడి వాడికి లేని ఇబ్బంది తెలంగాణ ప్రభుత్వానికి ఏం వచ్చిందో చెప్పాలని ప్రశ్నించారు. హైదరాబాదులో ఏపీకి చెందిన సెటిలర్లు ఉద్యోగులు, వ్యాపారులు, కాంట్రాక్టర్లు, పేదలు పెద్ద సంఖ్యలో ఉన్నారని వారి మనోభావాలకు తగ్గట్టుగా ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాల్సిన బాధ్యత తెలంగాణ ప్రభుత్వంపై ఉందన్నారు. తెలంగాణ ప్రభుత్వానికి ఏపీ ప్రజలకు చెందిన పనులు అధిక మొత్తంలోనే వస్తుందని గతంలో కేటీఆర్ ఒప్పుకున్నారని గుర్తు చేశారు. అయినా హైదరాబాద్ ఉమ్మడి రాజధానిగా పది సంవత్సరాల గడువు ఉందన్నారు. చంద్రబాబు పట్ల తమ అభిమానం చాటుకునేందుకు రాష్ట్రంలోని ప్రతి మహిళ సిద్ధంగా ఉన్నారన్నారు. రానున్న ఎన్నికలలో 150 కి పైగా అసెంబ్లీ స్థానాల్లో తెలుగుదేశం పార్టీ కైవసం చేసుకుంటుందని అన్నారు. ఈ సమావేశంలో టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల జనార్దన్ రావు, మాజీ మహిళా కమిషన్ మెంబర్ తమ్మినేని రమాదేవి పాల్గొన్నారు.

జిల్లా పోటీలకు రాజుపాలెం హైస్కూల్ విద్యార్థులు

విశాలాంధ్ర-కొమరోలు : గిద్దలూరు నియోజకవర్గ స్థాయిలో ఈ నెల 21నుండి జరిగిన స్కూల్స్ గేమ్స్ ఫెడరేషన్ పోటీలలో కొమరోలు మండలం రాజుపాలెం హై స్కూల్ విద్యార్థులు ప్రతిభను కనబరచి జిల్లా పోటీలకు ఎంపికయ్యారు. ఈ మేరకు మంగళవారం స్థానిక రాజుపాలెం హైస్కూల్లో అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గస్థాయిలో అత్యుత్తమ ప్రతిభను కనబరచి జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారులను ప్రధానోపాధ్యాయులు గొర్రె చంద్రశేఖర్ ఉపాధ్యాయులు అభినందించారు. పాఠశాలకు చెందిన పి. మస్తాన్ వలీ షాట్ పుట్ లో ప్రథమ స్థానం, హేమర్ త్రోలో ద్వితీయ స్థానం, జయచంద్ర షాట్ పుట్‌లో మొదటి స్థానం,(అండర్ 14 విభాగంలో) టి.రేణుక 600 మీటర్ల పరుగు పందెంలో మొదటి స్థానం, 400 మీటర్ల పరుగు పందెంలో ద్వితీయ స్థానం, డిస్కస్ త్రోలో ద్వితీయ స్థానం, 400మీటర్ల రిలే రేసులో మొదటి స్థానం, సాధించింది. షేక్ సమీరున్ హై జంప్ లో రెండవ స్థానం, ఏ అపర్ణ హేమర్ త్రోలో ద్వితీయ స్థానం, డి.అశోక్ 400 మీటర్ల రిలే రేసులో ద్వితీయ స్థానం సాధించాడు. ప్రధానోపాధ్యాయులు గొర్రె చంద్రశేఖర్ మాట్లాడుతూ జిల్లా స్థాయిలో కూడా మంచి ప్రతిభ కనబరచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావాలని అందుకు అవసరమైన సహకారం అందించడం జరుగు తుందని ఆయన తెలిపారు. పాఠశాల ఉపాధ్యాయులు శ్రీనివాసులు, ప్రతాప్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి, విజయలక్ష్మి, షేక్ మెహరున్నీసా, ఓవిఎన్ జ్యోతి, పిడి పరిమళ, ఆవుల చలపతి రమాదేవి, లక్ష్మీదేవి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర కౌన్సిల్ మెంబర్‌గా జూపల్లి

విశాలాంధ్ర-దర్శి : ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ కౌన్సిల్ మెంబెర్ గా జూపల్లి కోటేశ్వరరావు ఎన్నిక అయ్యారు. బాపట్ల లో మూడు రోజులు పాటు ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర 22వ మహాసభలు జరిగాయి. ఆ సభలు బుధవారం తో ముగిసాయి. ఆ సభలో దర్శికి చెందిన కోటేశ్వరరావు ను రాష్ట్ర కౌన్సిల్ మెంబెర్‌గా ఎన్నుకున్నారు. ఆయనను పట్టణానికి చెందిన పలువురు, భారత్ కమ్యూనిస్ట్ పార్టీ సమితి అభినందనలు తెలిపారు.

జగన్ పాలనలో రాష్ట్రం సర్వ నాశనం : వాసు

విశాలాంధ్ర-దర్శి : జగన్ పాలనలో రాష్ట్రం సర్వ నాశనం అయ్యింది అని, జగన్ జీవిత కాలం ప్రయత్నించిన చంద్రబాబు పై మరక అంటించలేరని పట్టణ టిడిపి అధ్యక్షులు యాదగిరి వాసు అన్నారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టు నిరసిస్తూ దర్శి రూరల్ మండలంలోని కార్యకర్తలు 14వ రోజు రిలే నిరాహార దీక్షలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు చిట్టె వెంకటేశ్వర్లు, పట్టణ పార్టీ అధ్యక్షులు యాదగిరి వాసు, పార్లమెంట్ కార్యదర్శి సంగా తిరుపతి రావు, తెలుగు మహిళా అధికార ప్రతినిధి శోభారాణి, క్లస్టర్ ఇంచార్జిలు అంకయ్య, రామారావు, నారపుశెట్టి మధు, పార్టీ నాయకులు గొర్రె సుబ్బారెడ్డి, దామా కృష్ణ, వెలుగొండారెడ్డి, పారా గాలెయ్య, మాగం సుబ్బారావు, అచ్చిరెడ్డి, వెంకట్రావు, వెంకటేశ్వర్లు, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఆక్వా రైతులు పెట్టుబడులు తగ్గించుకోవాలి

అవంతి ఫీడ్స్ సదస్సులో పలువురు వక్తలు

విశాలాంధ్ర-ఒంగోలు : ఆక్వా సాగులో తక్కువ పెట్టుబడులతో ఎక్కువ లాభాలు గడించే దిశగా ఆక్వా రైతులు కొత్త ఆలోచనలకు శ్రీకారం చుట్టాలని పలువురు వక్తలు పిలుపునిచ్చారు. ఒంగోలులోని ఎమ్మెస్ ఫంక్షన్ హాల్ లో అవంతి ఫీడ్స్ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఆక్వా సాగుపై నూతన మెళుకువలు గురించి సదస్సు బుధవారం నిర్వహించారు. ఈ ఈ సదస్సును ముఖ్య అతిథులుగా హాజరైన వియత్నాంకు చెందిన సైంటిస్ట్ డాక్టర్ లోక్ ట్రాన్స్, ఫ్రాన్స్‌కు చెందిన స్టీఫెన్ రాలైట్, అవంతి ఫీడ్స్ సీనియర్ మార్కెటింగ్ జనరల్ మేనేజర్ పరేష్ కుమార్ శెట్టి, టెక్నికల్ జనరల్ మేనేజర్ ఎస్ మహంతి, రీజియన్ మేనేజర్ గోపాలకృష్ణ తదితరులు జ్యోతి ప్రజ్వలన చేసి సదస్సును ప్రారంభించారు. సదస్సులో స్టీఫెన్ రా లైట్ మాట్లాడుతూ ఆక్వా సాగు ప్రపంచవ్యాప్తంగా సంక్షోభంలో ఉందన్నారు. ప్రపంచవ్యాప్తంగా 30 శాతం దిగుబడులు తగ్గాయన్నారు. సరి అయిన ధర లేక రైతులు కొంత ఇబ్బందులు గురవుతున్నారన్నారు. కాబట్టి రైతులు ప్రధానంగా పెట్టుబడిలు తగ్గించుకునే దిశగా అడుగులు వేయాలన్నారు. డాక్టర్ లోక ట్రాన్స్ మాట్లాడుతూ ప్రకాశం జిల్లాలో గత ఏడాదిన్నర కాలంగా బ్లాక్ టైగర్ సాగు గణనీయంగా పెరిగిందన్నారు. అయితే సీడ్స్ విషయంలో వేయవలసిన దానికన్నా రెండింతలు అధికంగా వేస్తున్నారు. దీంతో ఆక్వా పరిమాణం అధికంగా రావడం లేదని, దిగుబడులు తగ్గుతున్నా యని తెలిపారు. రైతులు తక్కువ సీడ్స్ వేయటం ద్వారా ఎక్కువ దిగుబడి సాధించవచ్చున్నారు. దీని ద్వారా లాభాలు కూడా ఎక్కువ గడించే అవకాశం ఉందన్నారు. పరేష్ కుమార్ శెట్టి మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా ఆక్వాకు డిమాండ్ తగ్గిందన్నారు. మెహందీ మాట్లాడుతూ ఈ ఏడాది నుండి ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా ఆహ్వానితులకు స్కిల్ డెవలప్మెంట్ శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. పలువురు రైతులు అడిగిన ప్రశ్నలకు సమాధానం తెలిపారు.

మేము చంద్రబాబుతోనే

విశాలాంధ్ర-కనిగిరి :
నేను చంద్రబాబుతోనే ...అంటూ చంద్రబాబు ఫేస్ మాస్క్‌లు పెట్టుకుని టీడీపీ నాయకులు వినూత్న నిరసన తెలియజేసారు. బుధవారం స్థానిక అమరావతి గ్రౌండ్స్ లో తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్, మాజీ ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహారెడ్డి ఆధ్వర్యంలో కనిగిరి టౌన్ తెదేపా శ్రేణులు చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా సామూహిక రిలే నిరాహారదీక్షలు 15వ రోజుకు చేరాయి. చంద్రబాబు ఫేస్ మాస్క్ ఫోటోలు పెట్టుకుని మేము సైతం బాబుతో అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఉగ్ర మాట్లాడుతూ స్కిల్ స్కామ్ కేసులో ఏ ఆధారం చూపకుండా అక్రమ అరెస్టు చేసి ఆంధ్రప్రదేశ్ లో జగన్ సొంత అజెండాతో రాజారెడ్డి రాజ్యాంగాన్ని తీసుకొచ్చాడని ఆరోపించారు. అధికారంలోకి వచ్చినప్పటి నుంచి అన్ని వర్గాల ప్రజలను వేధించడమే ధ్యేయంగా వైసీపీ పాలన సాగుతుందన్నారు. ప్రజల్లో తిరుగుతూ ప్రజాదరణ పొందుతున్నారనే అక్కసుతో చంద్రబాబును అరెస్టు చేసి జైలుకు పంపించారని అలాగే లోకేష్‌ను కూడా జైలులో పెట్టాలని సైకో ప్రభుత్వం కుట్రపూరితంగా వ్యవహరిస్తోందని ధ్వజమెత్తారు. చంద్రబాబును అక్రమ అరెస్టును వ్యతిరేకించి ఈరోజు చంద్రబాబుకు జరిగింది రేపు ఎవరికైనా ఇలాంటి పరిస్థితి వస్తుందని అండగా ఉండేందుకు జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ముందుకు వచ్చి మద్దతు ప్రకటించడం హర్షించే విషయం అన్నారు. గత నాలుగున్నరేళ్లుగా అన్ని రకాలుగా ఇబ్బంది పెట్టి ఈ 6 నెలలు ప్రజల్లోకి వెళ్లి మరొక ఛాన్స్ ఇవ్వాలని అడిగేందుకు వైసీపీ నాయకులు ఎలా వెళ్లగలుగుతారని ప్రశ్నించారు. తెలుగు యువత అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో ఉగ్రనరసింహారెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపిస్తే కనిగిరి ప్రజలు ఎదుర్కొంటున్న నీరు, కరెంట్, రోడ్లు, ఇంటి స్థలాలు సమస్య తీరుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కనిగిరి పట్టణ తదేపాధ్యాయుడు తమ్మనేని శ్రీనివాసులురెడ్డి, తెలుగు యువత అధ్యక్షుడు షేక్ ఫిరోజ్, మైనారిటీ అధ్యక్షుడు అహ్మద్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు బాలబాబు, రైతు అధ్యక్షుడు మూలే బ్రహ్మారెడ్డి, రాష్ట్ర వాణిజ్య వి మనోహరరావు, రాష్ట్ర విభిన్న ప్రతిభావంతుల కార్యదర్శి యలమంద, రాష్ట్ర క్రిస్టియన్ కార్యదర్శి జాన్సన్, జిల్లా మైనారిటీ ఉపాధ్యక్షులు గుడిపాటి ఖాదర్, జిల్లా తెలుగు మహిళ అధికార ప్రతినిధి కరణం అరుణ, నియోజకవర్గ తెలుగు మహిళ ప్రధాన కార్యదర్శి వాజీదా, వార్డు అధ్యక్షులు నరసింహ, నారాయణ, ఏనుగంటి శ్రీను, ప్రభుదాస్, హాజరత్ రెడ్డి, సుబ్బయ్య, మిన్ను, ఆలీస్, ఇస్మాయిల్, రిజ్వాన్, వెన్నా శ్రీను, గౌడ్, ప్రధాన కార్యదర్శి కాసుల శ్రీరాములు, బాలకృష్ణ, హరికృష్ణ, మనోహర్, దొరసాని, నీరజ, పార్వతి, స్వప్న, ధనలక్ష్మి, సుబ్బారెడ్డి, బారాహిమాం, దానియేలు, మోజెస్, రెహ్మాన్, రమేష్, నజీముద్దీన్, లక్ష్మయ్య, జనసేన నాయకులు ఇండ్ల రమేష్, చంటి,మార్క్, బాల కేశవ, వంశీ కృష్ణ, బుజ్జి, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

పీసీఓఎస్‌పై అవగాహన

విశాలాంధ్ర-మార్కాపురం టౌన్ : స్థానిక వాసవి విద్యానికేతన్ స్కూల్‌లో కోమెడ్ కెమికల్స్ లిమిటెడ్ బరోడ కంపెనీ వారిచే డాక్టర్ లక్ష్మీ కళ్యాణి పిల్లలకు వచ్చే పీసీఓఎస్ గురించి అవేర్‌నెస్ ప్రోగ్రామ్ బుధవారం నిర్వహించడం జరిగింది. యుక్త వయసులో వచ్చే మార్పుల గురించి వాటిని ఎలా స్వీకరించాలో మరియు పిల్లలలో రోజువారి దినచర్యలో మంచి పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. అంతేకాకుండా పిల్లలో వ్యాయామం చాలా ముఖ్యమని వాటి గురించి అనేక విషయాలు తెలియజేశారు. నెలసరి సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి వివరించారు. తినే ఆహారంలో అన్ని రకాల పోషకాలు ఉండేలా చూసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమం గురించి వివరిస్తూ డైరెక్టర్ అండ్ ప్రిన్సిపాల్ కె రంగయ్య ఇటువంటి అవేర్‌నెస్ ప్రోగ్రామ్ పిల్లలకు చాలా ముఖ్యమని తెలిపారు. డాక్టర్ కళ్యాణికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమం నిర్వహించిన కోమెడ్ కెమికల్స్ ఆర్ఎస్ఎం చీరాల ప్రసాద్‌కి, మార్కాపురం ఎంఆర్ తాళ్లూరి రాంబాబుకి స్కూల్ ఏఓ కె రంజిత్ కృతజ్ఞతలు తెలిపారు.

పోలేరమ్మ తల్లిని దర్శించుకున్న మున్సిపల్ చైర్మన్

విశాలాంధ్ర-కనిగిరి : కనిగిరి పట్టణంలోని పాత కూచిపూడి పల్లెలో వెలసిన పోలేరమ్మ తల్లిని మునిసిపల్ చైర్మన్ అబ్దుల్ గఫూర్ బుధవారం దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. పోలేరమ్మ ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో జీవించాలని మంచి వర్షాలు పడాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు బొట్టు శ్రీనివాసుల, రసూల్, పెద్ద ఎత్తున భక్తులు ప్రజలు తదితరుల పాల్గొన్నారు.

నాణ్యమైన విద్య అందించడమే ప్రభుత్వ లక్ష్యం : గంగసాని

విశాలాంధ్ర-పామూరు : రాష్ట్రంలో అన్ని వర్గాల విద్యార్థులకు నాణ్యమైన విద్యను ఇంగ్లీష్ బోధనలో అందించడమే ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి లక్ష్యమని వైసిపి మండల అధ్యక్షులు గంగసాని హుస్సేన్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలములోని దూబగుంట పంచాయతీ కొత్తపల్లి మండల ప్రజా పరిషత్ పాఠశాల కు నాడు నేడు లో అన్ని వసతులు కల్పించి ఉప సర్పంచ్ కందుల శ్రీనివాసులు రెడ్డి ఆధ్వర్యంలో ప్రారంభించారు.

జగన్నన ఆరోగ్య సురక్షపై సమావేశం

విశాలాంధ్ర-కంభం : కంభం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం పై ఎంపీడీఓ ప్రసాద్ బాబు అధ్యక్షతన 14 గ్రామ పంచాయతీల సర్పంచులు, ఎంపీటీసీలు మరియు కార్యదర్శులతో సమావేశం అయ్యారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ మాట్లాడుతూ 30 తేదీన కందులాపురం లో ప్రారంభం కానున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం విజయవంతం చేయాలని, గ్రామాల్లో నిర్వహించే సర్పంచులు, ఎంపీటీసీలు విజయవంతం చేయాలని కోరారు. అదే విధంగా ఎంపీపీ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో ఇటువంటి అవకాశంను ప్రజలు ఉపయ గించు కోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చెగిరెడ్డి.తులసమ్మ, జెడ్పీటీసి కొత్తపల్లి.జ్యోతి, ఈ పి ఆర్ డిఓ విజయలక్ష్మి, గ్రామ పంచాయతీ కార్యదర్శి డి.బ్రహ్మయ్య, ఎంపిటిసిలు, సర్పంచులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాలపై అవగాహన

విశాలాంధ్ర-పీసీపల్లి : మండలంలోని పెద ఇర్లపాడు బస్టాండ్ సెంటర్లో స్థానిక ఎస్ఐ కే మాధవరావు రోడ్డు ప్రమాదాలపై వాహనదారులకు గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఎస్ఐ మాట్లాడుతూ వాహనదారులు నిర్లక్ష్యంగా వాహనాలు నడపడం వలన రోడ్డు ప్రమాదాల బారిన పడి ప్రాణాలను కోల్పోతున్నారని వాహనాలు నడిపేటప్పుడు జాగ్రత్తలు పాటిస్తూ గమ్యస్థానాలకు చేరాలని తెలియజేశారు. పరిమిత వేగంతో వాహనాలను నడుపుతూ ట్రాఫిక్ రూల్స్ కచ్చితంగా పాటించాలని వాహనాలు నడిపేటప్పుడు మీ కుటుంబ సభ్యులను గుర్తుకు తెచ్చుకోవాలని ద్విచక్ర వాహనదారులందరూ తప్పనిసరిగా హెల్మెట్లు ధరించి ప్రయాణించాలని కోరారు. మద్యం సేవించి వాహనాలను నడపడం చట్టరీత్యా నేరమని మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పోలీసులకు పట్టుపడితే కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు కేసులు నమోదు చేసి కోర్టులో హాజరు పరచడం జరుగుతుందని హెచ్చరించారు. జరిమానా తో పాటు జైలు శిక్ష కూడా అనుభవించాల్సి వస్తుందని తెలిపారు. అందువలన వాహనదారులందరూ నిబంధనలను సక్రమంగా పాటిస్తూ వాహనానికి సంబంధించిన అనుమతి పత్రాలను తమ వద్ద ఉంచుకొని సురక్షితంగా ప్రయాణించి గమ్యస్థానాలకు చేరాలని ఆకాంక్షించారు.

ఈద్ మిలాద్-ఉన్-నబీ శుభాకాంక్షలు

- మాజీమంత్రి శిద్దా రాఘవరావు

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : మహమ్మద్ ప్రవక్త జన్మదినమైన ఈద్ మిలాద్-ఉన్-నబీ సందర్భంగా ముస్లిం సోదరులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు మాజీమంత్రి శిద్దా రాఘవరావు ఒక ప్రకటనలో తెలియచేసారు. మహమ్మద్ ప్రవక్త జీవితం ప్రేమ, సౌభ్రాతృత్వం కూడినది, నమ్మకం,నిబద్ధత ప్రేమతో సేవ చేసినప్పుడు, మహమ్మద్ ప్రవక్త లక్ష్యం నెరవేరుతుందని శిద్దా రాఘవరావు తెలిపారు..

15వ రోజుకు టీడీపీ రిలే దీక్షలు

విశాలాంధ్ర-మార్కాపురం : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్‌కు నిరసనగా ఆ పార్టీ రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి కందుల నారాయణరెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు బుధవారానికి 15వ రోజుకు చేరాయి. ఈ సందర్భంగా నియోజకవర్గ టీడీపీ పోల్ మేనేజ్‌మెంట్ కన్వీనర్ కందుల రామిరెడ్డి మాట్లాడుతూ రాజకీయ కక్షతోనే రాష్ట్ర ప్రభుత్వం టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడును అరెస్ట్ చేసిందని విమర్శించారు.